GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

విలేకరులు కావలెను.

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి , జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు , విలేకరులు కావలెను.

Regd. No. 100/20

T MEDIA

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

సంపుటి : 6 | సంచిక : 328 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 22-07-2024 | పేజీలు : 4



# సంస్కరణలకునా..? సంక్షేమానికా..?

- ఏ రంగానికి కేంద్రం ప్రాధ్యాన్యత
- బడ్జెట్2024 పై ఎన్నో ఆశలు
- మినహాయింపుల కోసంఎదురుచూపులు

**టి మీడియా, జూలై 21,ఢిల్లీ:**
కేంద్ర బడ్జెట్‌లి సంస్కరణలకు పెద్దపీట వేస్తుందా ? లేక సంక్షేమానికి జై కొడుతుందా ? అన్న విషయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బీజేపీ అంటేనే సంస్కరణలకు మారుపేరని వాదన ఉంది. ప్రధాని మోదీ పదేళ్ల హయాంలో ఎన్నో సంస్కరణలను అమల్లోకి తీసుకొచ్చారు. ముఖ్యంగా జీఎస్టీ లాంటి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు. వన్ నేషన్ .. వన్ ట్యాక్స్ అన్ని సిద్ధాంతాన్ని అమలు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ విషయంలో కూడా చాలా ముందుకెళ్లారు.. కాని ఇప్పుడు కూడా అదే దూకుడు కొనసాగిస్తారా ? వేచిచూడాలి.. బీజేపీ పదేళ్ల తర్వాత తొలిసారిగా మిత్రపక్షాలపై ఆధారపడింది. మిత్రపక్షాల అజెండాకు అనుగుణంగా నంక్షేమానికి పెద్దపీఠ వేస్తుందా? ఈ ప్రశ్నకు బడ్జెట్ లోనే సమాధానం లభించే అవకాశం ఉంది. విశాఖ ఉక్కు లాంటి సంస్థల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ ఇప్పుడు అంత ఈజీ కాదు. కేంద్ర బడ్జెట్ ఆదాయమార్గాలు పెంచే చట్టాలకు అనుకూలంగా ఉంటుందా? దీనికి కూడా బడ్జెట్ లోనే సమాధానం లభించే అవకాశం ఉంది.

### ఉపాధికల్పనపై ఫోకస్

దేశంలో నిరుద్యోగం కూడా బాగా పెరిగిపోయింది. కేంద్రం ఉపాధికల్పనపై బడ్జెట్‌లో ఎక్కువ ఫోకస్ పెట్టే అవకాశం ఉంది. ఈసారి బడ్జెట్‌లో నిరుద్యోగ సమస్య పరిష్కారం దిశగా కూడా అడుగులు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇదే విషయంపై విపక్షాలు కేంద్రాన్ని పదేపదే టార్గెట్ చేస్తున్నాయి. బీజేపీకి లోక్‌సభ సీట్లు తగ్గడానికి నిరుద్యోగం కూడా ప్రధాన కారణమన్న వాదనలు విన్పించాయి. పన్ను మినహాయింపులపై ఇప్పటివరకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎలాంటి ప్రకటన చేయలేదు. ట్యాక్స్‌పేయర్లు తమకు ఏది లాభమో తెలుసుకుని కొత్త, పాత పన్ను విధానాలను ఎంచుకోవాలంటూ సూచించారు.
బడ్జెట్‌లో కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధం చేయాలని ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ కోరింది. ఉక్కు, సోలార్ బ్యాటరీ, అల్యూమినియం, లిథియం సెల్స్ తయారీ ఈ నిర్ణయం ఊతమిస్తుందని అంచనా. విదేశాల నుంచి దేశంలోకి దిగుమతి అవుతున్న ఆయా ముడి సరకులపై భారీ సుంకాలు పెను భారంగా మారాయని ఇండస్ట్రీ వాదన. తయారీ రంగంలో కొత్త కంపెనీల కోసం గతంలో ప్రకటించిన లాభదాయక పన్ను విధానాన్ని పొడిగించాలన్న డిమాండ్ గట్టిగా విన్పిస్తోంది.ఎలక్ట్రిక్ వాహనాలకు రోజురోజుకు డిమాండ్ పెరుగుతోంది. ఈవీ పరిశ్రమలకు రాయితీలు పెంచాలన్న డిమాండ్ ఇండస్ట్రీ వర్గాల నుంచి విన్పిస్తోంది.

### ఏ రంగానికి కేంద్రం ప్రాధ్యాన్యత

కేంద్ర బడ్జెట్‌కు కౌంట్‌డౌన్ మొదలయ్యింది. దేశ పౌరులంతా ఈ బడ్జెట్‌పై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఈసారి ఏ రంగానికి కేంద్రం ప్రాధ్యాన్యత ఇస్తుందన్న విషయంపై సస్పెన్స్ కొనసాగుతోంది. కాని చాలామంది బడ్జెట్‌లో పన్నులు తగ్గాలని కోరుకుంటున్నారు. అధిక ధరలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మెజారిటీ శాతం అంటే 56 శాతం ప్రజలు ఆదాయపు పన్ను మినహాయి ంపులను ఆశిస్తునట్టు ఓ సర్వేలో తేలింది. ఇప్పటికే భారతీయ వ్యాపార, పారి శ్రామిక వర్గాలు సైతం ఇదే అంశాన్ని మోదీ సర్కారు దృష్టికి తీసుకెళ్లాయి. మార్కెట్‌లో వినిమయ సామర్థ్యం, కొను గోలు శక్తి పెరగడానికి పన్ను కోతలు దోహదం చేస్తాయని, జనాల చేతుల్లో మరిం త నగదు ఉండేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆర్థిక మంత్రిని కోరాయి.

# ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా, జూలై 21,సికింద్రాబాద్ :**
ఉజ్జయిని మహాకాళి బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. కాగా ఉదయం సీఎం రేవంత్ రెడ్డి ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించారు. రేవంత్ రెడ్డి వెంట మంత్రి పొన్నం ప్రభాకర్, దానం నాగేందర్ తదితరులు ఉన్నారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం సీఎం రేవంత్ రెడ్డి శంషాబాద్ నుంచి ఢిల్లీకి పయనమయ్యారు.అమ్మవారిని దర్శించుకునేందుకు తెల్లవారు జామునుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో భక్తులు క్యూలైన్లలో వేచిఉన్నారు. దీంతో ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. ఇదిలాఉంటే తెల్లవారు జామున అమ్మవారికి మహా హారతి, కుంకుమ, పుష్ప అర్చనలు అలయ అర్చకులు నిర్వహించారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దంపతులు ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని దర్శించుకొని బోనం సమర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో కొన్ని వందల సంవత్సరాల నుంచి బోనాల పండగ సంప్రదాయం ఉందని అన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు కిషన్ రెడ్డి చెప్పారు. రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ అమ్మవారిని దర్శించుకున్నారు.



# ఏపీ, బీహార్‌కు ప్రత్యేక హెూదా

## పార్లమెంటు అఖిలపక్ష భేటీలో హాట్‌హాట్ చర్చ



**టి మీడియా, జూలై 21,ఢిల్లీ:**
జాతీయ రాజకీయాల్లో రేపు సూపర్ మండే. జూలై 22న పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. ఈ సమావేశాలకు ఒకరోజు ముందు, అంటే, జూలై 21 అదివారం, ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అఖిలపక్ష సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, కిరణ్ రిజిజు, జేపీ నడ్డా, అర్జున్ రామ్ మేఘ్‌వాల్‌తోపాటు వివిధ పార్టీల పార్లమెంటరీ పక్ష నేతలు పాల్గొన్నారు. ఈ సర్వసభ్య ఈ పార్లమెంట్ సెషన్‌లో ప్రభుత్వ ఎజెండా, బిల్లులను ప్రభుత్వం రాజకీయ పార్టీలకు తెలియజేసింది. దీంతో పాటు పార్లమెంట్ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు వీలుగా విపక్షాలను కూడా ప్రభుత్వం కోరింది.ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ పదవి కోసం కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అంతే కాదు, నీట్ పేపర్ లీక్, బీహార్, ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇవ్వాలని, దాంతోపాటు అనేక డిమాండ్లను లేవనెత్తాయి ప్రతిపక్ష పార్టీలు. ఈ అఖిలపక్ష సమావేశంలో ఎస్పీ, ఆమ్ ఆద్మీ పార్టీ కూడా కన్వర్ యాత్రకు సంబంధించి యూపీ ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావించారు. ఈ సమావేశానికి టీడీపీ లోక్‌సభా పక్షనేత లావు శ్రీకృష్ణ దేవరాయలు, %జూ% ఫ్లోర్ లీడర్లు విజయసాయి రెడ్డి, మిథున్ రెడ్డి, జనసేన నుంచి వల్లభనేని బాలశౌరి, %దీ=ా% నుంచి %ఖ=% సురేష్ రెడ్డి అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యారు. ఇక ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎల్లుండి పార్లమెంటులో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఈ పరిస్థితుల్లో ఆగస్ట్ 12 వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని కేంద్రప్రభుత్వం భావిస్తోంది.ఈ సందర్భంగా ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రతి పక్షం నుంచి సహకరించాలని కిరణ్ రిజిజు కోరారు. దీనిపై గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ పార్లమెంటులో సమస్యలను లేవనెత్తడానికి ప్రతిపక్షాలను అనుమతించాలని కోరారు. కన్వారియా మార్గ్‌లోని తినుబండారాల యజమానుల పేర్లను ప్రదర్శించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వివాదాస్పద ఆదేశాన్ని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ తప్పుబట్టారు.సోమవారం, పార్లమెంటు సమావేశాల మొదటి రోజు ఆర్థిక సర్వేను ప్రభుత్వం సభలో సమర్పించనుంది. దీని తర్వాత, మరుసటి రోజు, జూలై 23 న, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. రాబోయే బడ్జెట్ సెషన్‌లో ప్రభుత్వం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (సవరణ) బిల్లు-2024, బాయిలర్ బిల్లు-2024, ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లు-2024, కాఫీ (ప్రమోషన్ అండ్ డెవలప్‌మెంట్) బిల్లు-2024 , రబ్బర్ (ప్రమోషన్ అండ్ డెవలప్‌మెంట్) బిల్లులను కూడా ఆమోదించడానికి ప్రయత్నిస్తుంది. అలాగే కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్ బడ్జెట్‌ను కూడా ప్రభుత్వం సమర్పించనుంది. ఈ సమావేశంలో అన్ని పార్టీలకు ఈ బిల్లులన్నింటికి సంబంధించిన సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వం అందించింది.

# పెద్దవాగు బాధిత రైతన్నలు ఆదుకుంటాం

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**టి మీడియా, జూలై 21, అశ్వారావుపేట :**
భారీ వర్షాలతో గండిపడి చిన్నా భిన్నంఆయన పెదవాగు ప్రాజెక్టుని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ప్రాజెక్టు గండిపడిన ప్రదేశాలను మంత్రి పరిశీలించి అధికారులతో మాట్లాడి రక్షణ చర్యలు గురించి, ప్రాజెక్టు పునఃనిర్మాణ పనులపై చర్చించారు. ఈ క్రమంలో రైతులతో తుమ్మల మాట్లాడారు.ఈ సందర్భంగా రైతులు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఈ ప్రాంత వ్యవసాయం పట్ల రైతుల పట్ల పరిపూర్ణమైన అవగాహన ఉన్న మీకు మాత్రమే తమ బాధలు తెలుసునని తమకు న్యాయం చేయాలని తుమ్మల ఎదుట బాధిత రైతులు వాపోయారు.ఈ విషయమై మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రాజెక్టుకు గండిపడి భారీ స్థాయిలో నష్టం జరగటం దురదృష్టకరమైన సంఘటన అని అన్నారు. వరద సమయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, స్థానికఎమ్మెల్యే, పోలవరం ఎమ్మెల్యేలు అహర్నిశలు శ్రమించి ఎటువంటి ప్రాణనష్టం కలగకుండా చూశారని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తుమ్మలతెలిపారు. ప్రాజెక్టు పునర్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే రైతులెవరు అధైర్య పడవద్దని పంట నష్టం, ఆస్తి నష్టం జరిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఇప్పటికే వ్యవసాయ అధికారులు పంట నష్టం సర్వేను ప్రారంభించడం జరిగిందని అన్నారు.వరదల వలన కలిగిన నష్టం పై కలెక్టర్ తుదినివేదిక వచ్చిన తర్వాత బాధితులకు తప్పనిసరిగా నూటికి నూరు శాతం న్యాయం చేస్తామని మంత్రి బాధితులకు హామీ ఇచ్చారు. ఈక్రమంలో పలువురు బాధితులు తుమ్మల వాహనాన్ని చుట్టుముట్టి మీరే మాకు న్యాయం చేయాలని అడగగా ఈ విషయంలో ఎటువంటి సందేహాలు వద్దని తప్పనిసరిగా ప్రతి ఒక్క రైతుకు నూటికి నూరు శాతం పరిహారం అందేల తాను కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజు, ఆర్డీవో మధుసూదన్ రావు,తాసిల్దార్ వి కృష్ణ ప్రసాద్, పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి..

## -ఆ అంశాలపై క్లారిటీ రానుందా..

**టీ మీడియా, జులై 21, ఢిల్లీ:**సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. రెండు రోజుల పాటు సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులందరూ ఢిల్లీలోనే ఉండనున్నారు. నిన్న సాయంత్రం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీకి బయలుదేరి వెళ్లగా.. రెండు రోజులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హస్తినలోనే మకాం వేశారు డిప్యూటీ సీఎం భట్టి?తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో సమావేశం కానున్నారు. ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్?లో ప్రకటించిన రెండు లక్షల ఋణమాఫీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారు. దీనికి సంబంధించిన అనేక విషయాలను వారికి వివరించనున్నారు. త్వరలో రాహుల్ గాంధీతో సభ నిర్వహించాలని భావిస్తున్న నేపథ్యంలో ఆయనను ఆహ్వానించే అవకాశముంది. అదేవిధంగా పీసీసి అధ్యక్ష పదవి చర్చ జరిగే అవకాశం కూడా కనిపిస్తోంది. ఇంకో వైపు నామినేటెడ్ పదవులుపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలతో చర్చించనున్నారు.ముఖ్యంగా రెండు రోజుల పర్యటనలో పార్టీకి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఇప్పటికే 35 మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చిన సీఎం ఇంకో 15నుండి 20 మందికి ఇవ్వాలని భావిస్తున్నారు. కష్టపడ్డ వారికి కాకుండా భజన చేసే నేతలకు పదవులు ఇచ్చారని విమర్శల నేపథ్యంలో వాటిపై చర్చించనున్నట్లు తెలుస్తుంది. మరోవైపు జూలై 23నుండి శాసన మండలి, అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ అంశం కూడా తెరపైకి రానున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. పార్టీలో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలు అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది. ఎవరికి వారే అన్నట్లుగా పార్టీలో వ్యవహరిస్తున్న తీరు, మరొక వైపు చేరికల విషయంలో తమ ప్రమేయం లేకుండా చేర్చుకుంటున్నారన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇంకో వైపు తమకు పదవులు కావాలని పీసీసి అధ్యక్షుడి ప్రమేయం లేకుండానే అగ్రనేతలను ప్రసన్నం చేసుకోవడంపై కూడా చర్చించనున్నట్లు సమాచారం. ఆశావహులు పదే పదే ఢిల్లీకి చక్కర్లు కొట్టడంతో అగ్రనేత రాహుల్ గాంధీ పరోక్షంగా హెచ్చరికలు కూడా చేశారని తెలుస్తోంది. తన ప్రమేయం లేకుండా తరచూ ఢిల్లీకి చక్కర్లు కొట్టే నేతలపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. వారికి రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు కూడా గాంధీభవన్?లో చర్చ జరుగుతోంది. ఇలాంటివాటిపై క్లారిటీ ఇచ్చేందుకు సీఎం రేవంత్ ఢిల్లీలో అగ్రనేతలను కలవనున్నట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ఈ సారైనా కొత్త పీసీసి అధ్యక్షుడు, అదేవిధంగా నామినేటెడ్ పోస్ట్?లలో ఎలాంటి విమర్శలకు తావు లేకుండా హై కమాండ్?తో ఆమోద ముద్ర వేయిస్తారా అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. దీంతోపాటూ మంత్రి వర్గం విస్తరణకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా.. లేక అసెంబ్లీ సమావేశాలు అయిపోయాక ఈ ప్రక్రియ చెపడతారా అన్నదానిపై కూడా కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నారు.



# మరో మూడురోజులు భారీ వర్షాలు..

## ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

**టి మీడియా, జూలై 21,హైదరాబాద్:**
రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఒడిశా పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం వాయువ దిశగా కదులుతూ ఉదయం 8.30 ఒడిశాను ఆనుకొని ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగుతుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న 12గంటల్లో ఛత్తీస్‌గఢ్ మీదుగా వాయువ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని పేర్కొంది.




మిగతా 4లో..

# నేటినుంచి ఏపీ అసెంబ్లీ..

## పచ్చచొక్కాలు, సైకిల్ కండువాలతో టీడీపీ హాజరు

**టీ మీడియా, జులై 21, అమరావతి :**
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రేపు ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న సమావేశాలు ఐదురోజుల పాటు కొనసాగే అవకాశముంది. ఈ సందర్భంగా అధికార టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముందుగా ఉదయం 8.30 గంటలకు వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం పసుపు రంగు దుస్తులు, సైకిల్ గుర్తు కండువాలతో అసెంబ్లీకి రావాలని టీడీఎల్పీ సూచించింది. ఈ సందర్భంగా ఉమ్మడి సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన బీఏసీ సమావేశం జరుగనుంది.




మిగతా 4లో..

# పెదవాగు కొట్టుకుపోవడంపై ఎన్డీఎస్ఏ సీరియస్

**టి మీడియా, జూలై 21,భద్రాద్రి కొత్తగూడెం:**

జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెదవాగు కొట్టుకుపోవడంపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. వర్షాకాలానికి ముందు పెదవాగు ప్రాజెక్టు స్థితిగతులు ఏంటి అనే వివరాలను తనిఖీలు చేశారా? పెదవాగుకు సంబంధించిన సమగ్ర వివరాలు, ప్రాజెక్టు పూర్తిగా కొట్టుకోవడానికి గల కారణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నలుగురికి మెమోలు జారీ చేసింది. పెదవాగు ప్రాజెక్టు పరిధిలో 30 మంది పనిచేయాల్సి ఉండగా.. కేవలం 10 మంది మాత్రమే పనిచేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించిన ఈఈ సురేశ్‌కుమార్, డీఈఈ కృష్ణ, ఏఈఈ కృష్ణతో పాటు మరో అధికారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ సెక్రటరీకి భద్రాద్రి జిల్లా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి లేఖ రాశారు.



### అసలేం జరిగిందంటే..

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల అంతులేని నిర్లక్ష్యం కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు అపారనష్టం వాటిల్లింది. దశాబ్దాల చరిత్ర కలిగిన పెదవాగు ప్రాజెక్టు పరిధిలో 16,500 ఎకరాల ఆయకట్టు ఉండగా సుమారు 14 వేల ఎకరాలు ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ పరిధిలోని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగించారు. ఆయకట్టు దామాషా ప్రకారం ప్రాజెక్టు నిర్వహణ, పర్యవేక్షణ వంటి వ్యయంలో 80 శాతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 20 హెడ్‌వర్క్ తెలంగాణ పరిధిలో ఉండటంతో వీటి పర్యవేక్షణ తెలంగాణ జలవనరులశాఖ అధికారులు చూస్తున్నారు. అసలు విషయానికొస్తే.. ఆంధ్రప్రదేశ్ ఎగువ ప్రాంతంలో కొద్దిరోజులుగా భారీగా వర్షాలు కురుస్తుండటంతో నీరు ప్రాజెక్టులోకి చేరి ఆనకట్టకు మూడుచోట్ల గండిపడింది. అధికారులు సరైన అంచనా వేసి ముందే నీటి విడుదల చేసి ఉంటే ప్రమాదం తప్పేది. కానీ అలా జరగకపోవడంతవేలాది ఎకరాల పంట నీట మునిగింది. పొలాల నిండా ఇసుకమేట వేసింది. దాన్ని తొలగించడానికి ఎకరానికి రూ.30 వేల వరకు ఖర్చు అవుతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. 20 శాతమే వాటా కలిగినప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1.20 కోట్లు మంజూరు చేయగా ప్రాజెక్టు ఆధునీకరణ పనులు పూర్తిచేశారు. ప్రస్తుతం పెదవాగుకు గండిపడటంతో దాదాపు 12 వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. అందులో 400 ఎకరాల వరి, 350 పత్తి, 50 ఎకరాలకుపైగా ఆయిల్‌పామ్ పంట దెబ్బతినగా మరో 300 ఎకరాల్లో ఇసుక మేట వేసినట్టు తెలుస్తున్నది. పొత్తూరు, బచ్చువారిగూడెం, నారాయణపురం, వద్దిరంగాపురం, ఖమ్మంపాడు తదితర ప్రాంతాల్లో అపారనష్టం సంభవించింది. పలుచోట్ల ఏపుగా పెరిగిన ఆయిల్‌పామ్ చెట్లు సైతం నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి.

## భార్య, కుమార్తె హత్య..ఆపై భర్త ఆత్మహత్య..

**టి మీడియా, జూలై 21,సికింద్రాబాద్ :**



బోయిన్‌పల్లిలో దారుణం చోటుచేసుకుంది. అనుమానంతో భార్య, 10 నెలల బిడ్డను ఓ వ్యక్తి చంపాడు. ఆపై అతడు కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు.. భార్యపై అనుమానంతోనే హత్య చేసినట్లు భావిస్తున్నారు. మహారాష్ట్ర నాంథేడ్‌కు చెందిన గణేశ్, స్వప్న దంపతులు. బోయిన్‌పల్లిలోని ఆర్యసమాజ్ వద్ద వీరు నివాసం ఉంటున్నారు. స్వప్న, గణేశ్ దంపతులకు ముగ్గురు పిల్లలు కాగా.. 10 నెలల వయస్సున్న నక్షత్ర అనే కూతురు ఉంది. గణేశ్ ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మూడవ కూతురు నక్షత్ర తనకు పుట్టలేదని గణేశ్‌కు అనుమానం. ఆ అనుమానంతోనే తరచుగా భార్యాభర్తల మధ్య గొడవ జరిగేది. అనుమానం పెనుభూతమై ఆదివారం తెల్లవారుజామున భార్య, కుమార్తెను గొంతు నులిమి చంపేసిన గణేశ్.. అనంతరం అతడూ ఆత్మహత్య చేసుకున్నాడు. బేగంపేటలో రైల్వేట్రాక్‌పై విగతజీవిగా కనిపించాడు. తాను ఇప్పటికే భార్య, కుమార్తెను హత్య చేశానని, ఇప్పుడు తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని పోలీసులకు ఫోన్ చేసి చెప్పాడు.

## కేరళలో బాలుడు మృతి

- బయటికి వెళ్లేటడపుడు తప్పనిసరిగా మాస్క్

**టి మీడియా, జూలై 21,తిరువనంతపురం :**




కేరళలోని మలప్పురంలో నిఫా వైరస్ వెలుగుచూడటంతో.. జిల్లాలోని ప్రజలు బయటికి వెళ్లేటడపుడు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని వైద్య శాఖ మంత్రి వీణాజార్జ్ ఆదేశించారు. మంజేరి సమీపంలోని పండిక్కాడ్‌కు చెందిన 15 ఏళ్ల బాలునికి నిఫా వైరస్ సోకిన సంగతి తెలిసిందే. కోజికోడ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు ఆదివారం ఉదయం మరణించించాడు. దీంతో అధికారులు, జిల్లా యంత్రాంగం అప్రమత్తమైనట్లు వీణాజార్జ్ తెలిపారు. హై రిస్క్‌లో ఉన్న 60 మందిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. పండిక్కాడ్, అనక్కాయం పంచాయితీల్లో ఆంక్షలు విధించాల్సిందిగా జిల్లా కలెక్టర్ వి.ఆర్ వినోద్‌ను ఆదేశించారు. వైరస్ సోకిన బాలుడు పండిక్కాడ్ ప్రాంతానికి చెందగా, అనక్కాయం పాఠశాలలో చదువుతున్నాడు. దీంతో ఆయా పంచాయితీల్లోని పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీలు, ట్యూషన్ సెంటర్లను మూసివేయించారు. వివాహం, ఇతర సమావేశాలకు తక్కువ సంఖ్యలో హాజరుకావాలని ప్రజలను ఆదేశించింది. ఈ రెండు పంచాయితీలలోని దుకాణాలకు కూడా ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మాత్రమే అనుమతించింది. అయితే మెడికల్ షాపులకు మినహాయింపునిచ్చింది. సినిమా థియేటర్లు మూసివేయాలని ఆదేశించింది.

## ధవళేశ్వరం బ్యారేజ్ గేట్ల మధ్యలో ఇరుక్కుపోయిన బోటు

**టి మీడియా, జూలై 21, ధవళేశ్వరం :**



నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ దగ్గర క్రమేపి గోదావరి వరద నీటిమట్టం పెరిగిపోతుంది. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద 9 అడుగులకు గోదావరి నీటిమట్టం కొనసాగుతుంది. బ్యారేజ్ నుంచి 5 లక్షల 9 వేల క్యూసెక్కుల మిగులు జలాలను 175 గేట్లు ఎత్తి సముద్రంలోకి అధికారులు విడుదల చేస్తున్నారు. కాగా ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ దగ్గర గేట్ల మధ్యలో ఓ బోటు ఇరుక్కుపోయింది. బ్యారేజీ మొదటి గేటు వద్ద ఈ ఘటన జరిగింది. గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో రేవులో లంగరు వేసి కట్టిన ఇసుక బోటు కొట్టుకుపోయింది. అయితే, ఆ బోటును గేటు దగ్గర నుంచి తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. అధికంగా నీటి ప్రవాహం రావడంతో బోటును తీసేందుకు ఇబ్బందిగా మారిపోయింది.

## ఓపెన్‌కాస్ట్ గనుల్లోకి చేరిన వర్షపు నీరు

- సింగరేణిలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

**టి మీడియా, జూలై 21,కోల్‌బెల్ట్:**



రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కోల్‌బెల్ట్‌లోని జిల్లాల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. భద్రాద్రి జిల్లాలోని ఇల్లందు, కోయగూడెం ఓపెన్‌కాస్ట్ గనుల్లోకి వర్షపు నీరు చేరింది. దీంతో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 35 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు ఆగిపోయాయి. పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామికవాడలో గత నాలుగు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగు ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. రోజుకు 80 వేల టన్నుల మేర బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో ఓపెన్‌కాస్ట్ గనుల్లో చేరిన నీటిని అధికారులు బటయకు పంపిస్తున్నారు. ఇక భారీ వర్షాలతో నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టులోకి వరద ప్రవాహం పెరుగుతున్నది. ప్రాజెక్టులోకి 19,686 క్యూసెక్కుల నీరు వస్తుండగా, 18,227 క్యూసెక్కుల వరద బయటకు వెళ్తున్నది. అదేవిధంగా కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్‌లోకి 385 క్యూసెక్కుల వరద వస్తున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు కాగా.. ప్రస్తుతం 1387 అడుగులుగా ఉన్నది.

## పెద్ద చెరువు అలుగులను పరిశీలించిన సీఈవో

**టీ మీడియా, జులై 21,కారేపల్లి:-**



కారేపల్లి మండలంలో నిత్యం ప్రజలు ప్రయాణించే ఉధృతి ఎక్కువ గా ఉండే చెరువు అలుగులను ఖమ్మం సీఈవో వినోద్ ఆదివారం పరిశీలించారు. కారేపల్లి మండలంలో వరద ఉధృతి ఎక్కువగా ఉండే తొడితలగూడెం, కమలాపురం చెరువులు, వాగులను సీఈవో పరిశీలించి పంచాయతీ కార్యదర్శులు సిబ్బందికి సూచనలు చేశారు. అధిక వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు,సూచనలను జారీ చేస్తూ ఉండాలని ఆదేశించారు. సీఈవో వెంట ఇంచార్జ్ ఎంపీడీవో రమేష్, ఏపీఓ పర్వీన్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కు సన్మానం చేసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బి.శ్రీనివాస్ గౌడ్ ని వారి స్వగృహంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.,ఈ కార్యక్రమంలో జి.టీ.శ్యామ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బాల ముకుందం వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు, గద్వాల. ఆంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు బి.రమేష్ పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఎస్పీకి సన్మానం

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రావుల గిరిధర్ ని జిల్లా ఎస్పీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు సామరస్య పూర్వక వాతావరణానికి భారతీయ జనతా పార్టీ జిల్లా పోలీసు శాఖకు అన్ని వేళలా సహకారం ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీని సన్మానించి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, జిల్లా కోశాధికారి భాసెట్టి శీను, జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా కార్యదర్శి బోయల రామ్మోహన్, వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము తదితరులు పాల్గొన్నారు.

## ట్రై సైకిల్ ను అందచేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**



పెబ్బేరు మండల పర్యటనలలో భాగంగా నేడు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పెబ్బేరు మున్సిపాలిటీ లోని 8వ వార్డ్ కు చెందిన బాలయ్య అనే వికలాంగునికి డిఆర్డిఎస్ సంస్థ ద్వారా మంజూరు అయినా ట్రై సైకిల్ ను అందచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సైకిల్ మంజూరికి కృషి చేసిన పెబ్బేరు పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఝాంగీర్, బాలు ని ప్రత్యకంగా అభినందించారు. ఈ కార్యక్రమం వనపర్తి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు రాజశేఖర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మైనార్టీ నాయకులు షకీల్, జిల్లా బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్, కౌన్సిలర్ అశ్విని సత్యాన్నారాయణ, మండల నాయకులు యుగేందర్ రెడ్డి, సునీల్ కుమార్, వినయ్,మాజీ డైరెక్టర్ రాములు,వీరాస్వామి నాయుడు,యూత్ నాయకులు శివ,మండల ఎస్సీ సెల్ నాయకులు ద్యారాపోగు వెంకటేష్, మాలపల్లి రామన్ గౌడ్,చంద్రయ్య, మోతె రాములు,సురేష్ పాల్గొన్నారు.

## వరదల ఎఫెక్ట్.. ఎపి, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ మధ్య నిలిచిన రాకపోకలు

**టి మీడియా, జూలై 21,అల్లూరి:**



ఎపిలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు మండలం కుంట దగ్గర జాతీయ రహదారిపై వరద నీరు పోటెత్తింది. గోదావరి, శబరి నది పొంగి పొర్లడంతో జాతీయ రహదారిపైకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. విలీన మండలాలు ఏటపాక, కూనవరం, వీఆర్ పురం, చింతూరు మండలాల్లోని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్ల దగ్గరకు వరద నీరు చేరుతుంది. ముంపు ప్రాంతాల్లో పోలవరం నిర్వాసితులు ఇళ్లు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే పలు చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు అధికారులు.

## జాతీయ రహదారిపై గోదావరి పరవళ్లు.. రాకపోకలు బంద్

**టి మీడియా, జూలై 21,వాజేడు:**




గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉధృతంగా పెరిగి ఉగ్రరూపం దాల్చింది గోదావరి భారీగా పెరుగుతూ ములుగు జిల్లాలోని వాజేడు మండలం పేరూరు వద్ద 15. 680 మీటర్లకు చేరడంతో తెలంగాణ చతిస్గఢ్ రాష్ట్రాల మధ్య సరిహద్దులోని టేకులగూడెం వద్ద 163 జాతీయ రహదారి నీట మునిగిందిదీనితో అంతా రాష్ట్ర రాకపోకలు స్తంభించాయి ప్రమాద భరితంగా ఉన్నందున తెలంగాణ త్తీస్గఢ్ రాష్ట్రాల మధ్య రోడ్డు రవాణాను నిలిపివేశారు అటువైపు ఎవరు కూడా వంతెన దాటే ప్రయత్నం చేయకూడదని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ హెచ్చరికలు జారీ చేస్తూ భార్గెట్లను ఏర్పాటు చేశారు పోలీస్ చెప్పే సూచనలు తప్పకుండ పాటించాలని కోరారు.

## ఉప్పొంగిన కూడలి ఒర్రె

- శనిగకుంటకు నిలిచిపోయిన రాకపోకలు

**టి మీడియా, జూలై 21,మంగపేట:**




ములుగు జిల్లా మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామ పంచాయతి పరిధిలోని శనిగకుంట గ్రామ సమీపంలోని కూడలి ఒర్రె ఆదివారం ఉప్పొంగింది. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటితో శనిగకుంట సమీపంలోని కూడలి ఒర్రె లో లెవెల్ కాజ్ వే పై నుండి వరద నీరు ఆదివారం ఉదయం నుండి ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో శనిగకుంట గ్రామానికి బాహ్య ప్రపంచానితో సంబంధాలు తెగిపోయాయి. శనిగకుంట గ్రామంలో మొత్తం 144 ఇండ్లు ఉండగా ప్రస్తుతం సుమారు 20 ఇండ్లలో ఇంటికి ఇద్దరు, ముగ్గురు చొప్పున జ్వరాలతో బాధ పడుతున్నారు. వైద్యం చేయించుకోవడానికి ఆసుపత్రికి వెళ్ళాలన్న కూడలి ఒర్రె ఉధృతంగా ప్రవహిస్తుండడంతో దారి లేక గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించాలని శనిగకుంట గ్రామస్తులు కోరుతున్నారు.

## ఫోన్ కాల్‌కు స్పందించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**



ఇందిరా కాలనీవాసులకు ఎర్రగట్టు కుంట వల్ల తీవ్ర దఇబ్బందులు ఉన్నాయని ఓ మహిళ చేసిన ఫోన్ కాల్కు వెంటనే స్పందించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాలనీవాసులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే కుంట వద్ద జరుగుతున్న అత్యవసర పనులను ఆయన పరిశీలించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కుంటలోని నీరు జనావాసలలోకి రాకుండా ఉండేందుకు కాలువను ఏర్పాటు చేయించారు. కాలనివాసులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకాల మహేష్ కు సూచించారు. గత పాలకులు చేసిన పనులకు కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుంట వల్ల ఎవరికి ఇబ్బందులు రాకుండా చూడాలని కాలనీవాసులు ఎమ్మెల్యేతో వాపోయారు. ప్రస్తుతం కుంటలు నీళ్లు ఉన్నాయని వర్షాలు ఆగిన తర్వాత అందుకు కావలసిన చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పుట్టపాకల మహేశ్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, అసెంబ్లి సమన్వయ కర్త లక్కాకుల సతీష్, బొంబాయి మన్నెంకొండ, కాలనీవాసులు కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసూతిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రం లోని ప్రసూతి ఆసుపత్రిని ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో బాలింతలకు చిన్నారులకు, గర్భవతులకు అందించే వైద్య సేవల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు, బాలింతలకు గర్భవతులకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ప్రాముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి బీరువా బహుకరణ

**టీ మీడియా, జులై 21,కారేపల్లి:**



మండల కేంద్రమైన కారేపల్లి లోని సాయిబాబా ఆలయానికి ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు మొరిశెట్టి వెంకటేశ్వర్లు,శ్రీదేవి దంపతులు బీరువాను బహుకరించారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం సాయిబాబా ఆలయ కమిటీకి తొమ్మిది వేల రూపాయల విలువైన బీరువాను మొరిశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు సాయిబాబా ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు నాగసాయిశర్మ, సాయిబాబా ఆలయకమిటీ సభ్యులు బుచ్చిబాబు,ఇందుర్తి సురేందర్ రెడ్డి,యర్రా చక్రపాణి, గంగరబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## క్లియో చర్మ ఆసుపత్రిని ప్రారంభించిన మాజీ మంత్రి

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**



కూకట్ పల్లి కె.పి.హెచ్.పి కాలనీ రోడ్ నం.1, హైదారాబాద్ నందు డాక్టర్ వాణి డాక్టర్.రవికుమార్ ఏర్పాటు చేసిన చర్మవ్యాధి హాస్పిటల్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అధునిక కాలంలో కృత్రిమ ఆహారాన్ని తిని ప్రజలు చాల చర్మవ్యాదులతో ఇబ్బంది పడుతున్నారని ఉన్నత ప్రమాణాలు,నూతన టెక్నాలజీ సేవాధృక్పథం కలిగిన డాక్టర్స్ ఉన్న హాస్పిటల్స్ ఇంకా రావాలని కాంక్షించారు. తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

## గురువుకు ఘన సన్మానం శిష్యులు


**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**



ఆషాడ పౌర్ణమిని గురు పౌర్ణమిగా వ్యాస భగవానుని పుట్టినరోజు సందర్భంగా వ్యాస పౌర్ణమిగా జరుపుకుంటాం. పరాశర మహర్షి మత్స్య రాజు కుమార్తె సత్యవతి దంపతుల కుమారుడే వ్యాస భగవానుడు వ్యాస మహర్షి జన్మదినం ఆషాడ శుద్ధ పౌర్ణమి నాడే వ్యాస మహర్షి జన్మదినం అష్టాదశ పురాణాలను బ్రహ్మ సూత్రాలను రాసి భారతీయ సాహిత్యంలో హిమాలయాల అంతా ఎత్తు ఎదిగాడు. వేదాలను విభజన చేసి అందుబాటులోకి తెచ్చిన ఘనత వ్యాసా భగవానుని సొంతం నేపాల్ లోని యమునా నది తీరంలో జన్మించిన వ్యాస భగవానుడు మహాభారతం లాంటి కావ్యాన్ని మనకు అందించాడు. ఆయనే విష్ణుమూర్తి దశావతారాలలో ఒక అవతారం బౌద్ధ వాగ్మయంలోనూ వ్యాస మహర్షి ప్రస్తావన ఉంది. సిక్కుల పవిత్ర గ్రంథ సాహెబ్ లోను వ్యాస భగవానుడు బ్రహ్మకుమారుడని పేర్కొన్నారు. పతాంజలి యోగ శాస్త్రానికి ఆధారం వ్యాసభగవానుడు చెప్పిన సూత్రాలే అంతటి విశిష్టమైన గురువు సాక్షాత్తు వేద వ్యాస భగవానుడు అందుకే వ్యాసా భగవానుడు పుట్టినరోజు సందర్భంగా ఆషాడ పౌర్ణమి గురు పౌర్ణమిగా వ్యాస పౌర్ణమిగా జరుపుకుంటాం అందుకే ఆదివారం గురువులను స్మరించుకోవాలి .శివ దీక్ష గురు స్వామి శ్రీశ్రీశ్రీ ధర్మయ్య గురు స్వామిని ఆదివారం వారు వృత్తి రీత్యా డాక్టర్ వాళ్ళంత శిష్యులు నందిమల్ల చంద్రమౌళి, బుద్ధారం రవికుమార్, యాదకృష్ణ , మనోజ చారి,అంజి వారి హాస్పిటల్ దగ్గరికి వెళ్లి వారికి చిరు సన్మానం చేయడం జరిగింది .

## చొప్పదండి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అనూష

**టి మీడియా,జూలై 21,చొప్పదండి:**



చొప్పదండి పోలీసు స్టేషన్ ఎస్ఐగా అనూష ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు,జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## పరామర్శించిన జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :**



జానంపేట కాంగ్రెస్ నాయకులు కత్తల్ భార్య భాలీశ్వరమ్మకు బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టడం వలన అనారోగ్యం పాలవ్వడం జరిగింది. ఆమె ను హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో జాయిన్ చెయ్యడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి నిమ్స్ హాస్పిటల్ కి వెళ్ళి బాలిశ్వరమ్మను పరామర్శించి అక్కడున్న వైద్యులతో ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వం తరఫున అందాల్సిన సహాయాన్ని చేస్తామని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వడం జరిగింది.

## పెద్ద వాగు ప్రాజెక్టు పరిధిలో ముంపు గ్రామాల సందర్శన

- నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**టీ మీడియా, జులై 21,ఖమ్మం సిటీ బ్యూరో :**




తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్ట్ ను పరిశీలించి.. భారీ వర్షాలకు ఈ ప్రాజెక్టు పరిధిలో ముంపునకు గురైన లోతట్టు గ్రామాలను సందర్శిస్తారన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతన డ్రెయినేజీ నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామం వద్ద రోడ్డు అభివృద్ధి పనులతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## వర్షానికి కూలిన ఇల్లు

- ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బాధితుల వినతి

**టీ మీడియా,జూలై 21, చిన్నంబావి:**



చిన్నంబావి మండలం పెద్దమార్ గ్రామం లో గత నాలుగు రోజుల నుండి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి గ్రామానికి చెందిన ఎండి.మహబూబ్ మియా ఇల్లు కూలిపోయింది. బాధితుడు మహబూబ్ మియా మాట్లాడుతూ ఎన్నో సార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఇల్లు కూలిపోవడంతో సర్వం కోల్పోయాను ప్రభుత్వం తక్షణ సహాయం చేయాలని, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి నాకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అని బాధితుడు మహబూబ్ మియా తెలిపారు.

# పోరాటాలతోనే బిఎస్ఎన్ఎల్ బలోపేతం

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు

**టీ మీడియా, జులై 21, విశాఖ:**




కార్మిక పోరాటాలతోనే బిఎస్ఎన్ఎల్ బలోపేతం అవుతుందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు అన్నారు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశం ఆదివారం ఉదయం విశాఖలోని డాబా గార్డెన్స్ లో గల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా సర్కిల్ కార్యదర్శి కే రమాదేవి సమావేశం నివేదిక సభ్యులకు చదివి వినిపించారు అనంతరం సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ అన్ని రంగాల కార్మికులు ఒకటై పోరాడితేనే ప్రభుత్వంపై విజయం సాధించగలమని ఆయన అన్నారు. కార్మిక వర్గం తెలచుకుంటే మార్పు కష్టమేమీ కాదని, ఈ రోజుల్లో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు గత పాలకుల విధానాల కారణమని ఈ విధానాలు మారవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా పబ్లిక్ సెక్టార్ సంస్థలు అనేవి భారతదేశం యొక్క సంపదని, భారతదేశం మొత్తంలో బిఎస్ఎన్ఎల్, విద్యుత్ శాఖలు మాత్రమే దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్నాయని అన్నారు. 1991 నుండి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఏవైనా పబ్లిక్ సెక్టార్ ను కార్పొరేట్ పరం చేసేందుకే పని చేశాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ ను నిర్వీర్యం చేసేందుకే పని చేస్తుందని ఇప్పటికే పలు సందర్భాల్లో స్పష్టం చేసిందని అన్నారు.ఇక స్టీల్ ప్లాంట్ విషయానికి వస్తే స్ట్రక్చరల్ రిఫార్మ్స్ పేరుతో అమ్మేస్తాం లేదా మూసేస్తాం అన్న అజెండాతో కేంద్రం ముందుకు వెళుతుందని అన్నారు. గత ఐదేళ్లుగా ప్రైవేటీకరణపై మాట మార్చని కేంద్ర ప్రభుత్వం మొన్న స్టీల్ శాఖ మంత్రి కుమారస్వామి స్వరం మార్చారని, దానికి కారణం మొన్న జరిగిన ఎన్నికల్లో బిజెపి సాధించిన సీట్లేనని బిజెపికి సొంత మెజారిటీ రాలేదని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడైతే కార్మికులు ఇబ్బంది పడ్డారో అక్కడ బిజెపి ఓడిపోయిందని, ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు, ప్రత్యర్థుల కంటే పది రెట్లు ఎక్కువ డబ్బు ఖర్చు చేసినప్పటికీ కార్మిక బలం ఏకం కావడంతో వారికి ఆశించిన మేరకు సీట్లు రాలేదని, మోడీ సైతం 400 పైగా సీట్లు వస్తాయని అని మైండ్ గేమ్ ఆడారని ఆయన అన్నారు.అంతకుముందు బిఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి.ఆడమ్స్ మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ స్థాపించి 24ఏళ్ళు గడుస్తుందని, బిఎస్ఎన్ఎల్ సేవలు మెరుగుపరిచేందుకు ఉద్యోగులు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని దేశవ్యాప్తంగా 4జి అందుబాటులోకి తెచ్చేందుకు సాంకేతికపనులు జరుగుతున్నాయని అన్నారు. మేకిన్ ఇండియా ద్వారా నాలుగు స్వదేశీ కమిటీలు బిఎస్ఎన్ఎల్ 4జికి సాంకేతికతను అందించనున్నాయని, ఇప్పటికే పంజాబ్లో పైలట్ ప్రాజెక్టుగా బిఎస్ఎన్ఎల్ 4జిని అందిస్తున్నామని చెప్పారు. నూతన సీఎండి రాబర్ట్ రవి సహకారంతో ఇప్పటివరకు క్యాట్ %-ూ% 700 మెగా హెడ్జెస్ సమాధ్యం ఉండగా , క్యాట్-బి 2100 మెగా హెడ్జెస్ ససామర్థ్యంతో 4జిని అందుబాటులోకి తెచ్చేందుకు ఇప్పటికే ఏపీ మెట్ టెక్ జోన్ తో సంప్రదింపులు జరపడం జరిగిందని అన్నారు. ప్రైవేట్ నెట్వర్క్ సంస్థలు ధరలు భారీగా పెంచిన తరుణంలో ఇప్పటికీ బిఎస్ఎన్ఎల్ రూ.1000 లోపు సంవత్సర చందా కలిగిన ప్లాన్లు అందిస్తుందని, 4జి సేవలు అందుబాటులోకి వస్తే దేశంలోని 710 సెక్షన్లో బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు . గడిచిన నెల రోజుల్లో విశాఖపట్నం జిల్లాలోని ఏడువేల మంది బిఎస్ఎన్ఎల్ కు పోర్ట్ ద్వారా మారారని ఆయన తెలిపారు. యూనియన్ నాయకుడు పి.లచ్చిరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సర్కిల్ కార్యదర్శి కె.రమాదేవి, జిల్లా సెక్రెటరీ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏం ఏస్, శ్రీనివాస్ కోశాధికారి. బి. లక్ష్మీ నారాయణ సంఘం నాయకులు రామాంజినేయులు, మూర్తి, ఏస్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

- తెనాలి యువతి మృతి

**టీ మీడియా, జులై 21,తెనాలి :**

అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెనాలికి చెందిన జెట్టి హారిక(25) మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా తెనాలిలోని అయితా నగర్ అన్నాబత్తుని వీధికి చెందిన దేవాదాయ శాఖ ఉద్యోగి జె శ్రీనివాసరావు, నాగమణి దంపతుల కుమార్తె హారిక



అమెరికాలో వెటర్నరీ సైన్స్ లో ఉన్నత చదువుల కోసం వెళ్ళింది. అక్కడ సెంట్రల్ వోక్ల హెూమ యూనివర్సిటీలో ఆమె చదువుతోంది. అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో హారిక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు ఆదివారం సమాచారం అందింది. ఉన్నత చదువుల కోసం వెళ్ళిన హారిక విగతజీవిగా మారటాన్ని తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. దిక్కులు పిక్కటిల్లేలా రోదిస్తున్నారు. ఆమె మృతదేహం కోసం భారత రాయబార కార్యాలయం వద్ద తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారని, మంత్రి లోకేష్ స్పందించాలని విన్నవించినట్లు సమీప బంధువులు చెబుతున్నారు.

## ఢిల్లీలో రోడ్లన్నీ జలదిగ్బంధం

**టి మీడియా, జూలై 21,న్యూఢిల్లీ :**



దేశ రాజధాని ఢిల్లీలో భారీవర్షం కురుస్తుండటంతో రోడ్లన్నీ జలదిగ్బంధమయ్యాయి. భారత వాతావరణశాఖ జూలై 22 నుంచి 24 వరకు ఢిల్లీకి ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ సమయంలో ఆకాశం మేఘావఅతమై ఉంటుంది. గరిష్ట ఉష్ణోగ్రత 33 నుండి 34 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 26 నుండి 28 డిగ్రీల మధ్య ఉండవచ్చు. జూలై 25, 26 తేదీల్లో కూడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో గరిష్ట ఉష్ణోగ్రత 34, కనిష్ట ఉష్ణోగ్రత 26 నుండి 27 డిగ్రీల మధ్య ఉండవచ్చు. గత కొన్ని రోజులుగా ఢిల్లీ-ఎన్సీఆర్లో విపరీతమైన వేడి వాతావరణానికి తోడు కాలుష్య తీవ్రత కూడా అధికంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈరోజు ఉదయం కురిసిన వర్షం ప్రజలకు ఉపశమనం కలిగించింది.

## ముంపు గ్రామాల్లో సిపిఎం బృందం పర్యటన

**టీ మీడియా, జులై 21,ఏలూరు :**



ఏలూరు జిల్లాలో వరద నేపథ్యంలో పెదవాగు ప్రాజెక్టు గండి నేపథ్యంలో కొట్టుకుపోయిన ప్రాంతాలలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం నేతృత్వంలో సిపిఎం బృందం పర్యటించింది. ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు ఎం హరిబాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాద్, తెల్లం రామకృష్ణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో మరో ఇద్దరు మృతి

**టీ మీడియా,జులై 21,గంపలగూడెం:**



కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మరో ఇద్దరు మృతి చెందారు. ఎన్టీఆర్ జిల్లాలో కిడ్నీ మరణాలు కొనసాగుతున్నాయి. జిల్లాలోని గంపలగూడెం మండలంలో అనుములంక గ్రామ దళిత వాడికి చెందిన కనకపుడి భారతి (58), కనకపుడి దాస్ (52)లు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. జిల్లాలో పలు మండలాల్లో ఇప్పటికే అనేకమంది కిడ్నీ వ్యాధితో మరణిస్తున్నారు. కిడ్నీ వ్యాధి నివారణకు కృష్ణానది నీరు బాధిత ప్రాంతాలకు అందించాలని ప్రజలు, గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## సీసీ రోడ్డు పోశారు మట్టి మర్చరు

**టీ మీడియా, జులై 21, తల్లాడ:**



స్థానిక మండల కేంద్రంలో ఉన్నటువంటి మల్లవరం గ్రామంలోడబ్బు సంపాదించడమే లక్ష్యంగా పనిచేస్తున్న కొంతమంది కాంట్రాక్టర్లు,మల్లవరం ఎస్సీ కాలనీలో పోసినటు వంటి సిసి రోడ్లు పరిస్థితి, అత్యంత దారుణంగా ఉన్నది సిసి రోడ్లు మూలంగా, చిన్నపిల్లలు స్కూల్ కి వెళ్ళాలంటే అటు దారి లేక ఇటు దారి లేక ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి, టూవీలర్ బండ్లు, మరియు కాలిబాటన నడవాలన్నా అన్ని విధాలుగా ఇబ్బంది అవుతుంది. ఇది గమనించి కాంట్రాక్టర్లు ఎవరైతే రోడ్లు పోసినారు మట్టి పోయవలసిందిగా స్థానిక ప్రజలు ఎస్సీ కాలనీ కి చెందినవారు కోరుతున్నారు కాలనీ మొత్తం కూడా పూర్తిగా ఒక రోడ్డు పూర్తి చేసినటువంటి పరిస్థితి లేదు సిసి రోడ్ అయితే వేసారు గానీ మట్టి పోయడం మర్చిపోయారు , దీని మూలంగా ఎక్కడబడితే అక్కడ డ్రైనేజీలు నీళ్లు చేరి విపరీతమైనటువంటి వాసన దోమలు చీడపురుగులు పాములు చెత్తాచెదారం చేరుతున్నాయికావున గతంలో ఎవరైతే సిసి రోడ్లు పోశారో ఎక్కడైతే అవసరం ఉందో అక్కడ మట్టి పోయవలసిందిగా స్థానిక ప్రజలు కోరడం జరిగింది.

## సీఎం,విప్ చిత్ర పటాలకు పాలాభిషేకం



**టీ మీడియా, జులై 21,ఎండపల్లి:** మండలం పడకల్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ లో భాగంగా రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన సందర్భంగా. ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వద్కాపురం రవి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ధర్మపురి ఎమ్మెల్యే విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వద్కాపురం రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన విధంగా రైతు రుణమాఫీ చేసి, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసారని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులంతా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెన్నుముక లాంటిదని.సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారంగా ఆగస్టు15 తేదీ లోపు 2 లక్షల రుణమాఫీ చేయడం ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మ సుధాకర్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి మల్లేష్ గౌడ్,నాయకులు నిమ్మ విశ్వాస్, మేకల మహేష్,దామెర సుమన్, మాదాసు దిలీప్, కోడి లక్ష్మణ్ లతోపాటు రైతులు మాదాసు తిరుపతి, నిమ్మ జనకయ్య, సట్ట బాలరాజ్,కంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జూరాల ప్రియదర్శిని డ్యామ్కు పోటెత్తుతున్న వరద

- 17 గేట్లు ఎత్తిన అధికారులు..

**టి మీడియా, జూలై 21,గద్వాల :**




తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకుంటున్నాయి. ఎగువ ప్రాంతాలతో పాటు నదీ పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండడంతో అటు కృష్ణా.. ఇటు గోదావరి నదుల్లో వరద పోటెత్తుతున్నది. ఎగువన కర్ణాటకలో పడుతున్న భారీ వర్షాలకు గద్వాల జిల్లాలోని జూరాల ప్రియదర్శిని డ్యామ్కు వరద పెరిగింది. ప్రస్తుతం జలాశయానికి 92వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తున్నది. దీంతో అధికారులు ప్రాజెక్టు 17 గేట్లను ఎత్తివేసి దిగువకు 67వేల క్యూసెక్కుల వరదను వదులుతున్నారు.మరో 33వేల క్యూసెక్కుల నీటిని విద్యుత్ ఉత్పత్తి ద్వారా దిగువకు వెళ్తున్నది. జూరాల డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు. ప్రస్తుతంనీటిమట్టం 317.17 మీటర్లకు చేరుకున్నది. జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 7.04 టీఎంసీలు ఉన్నది. జూరాల నుంచి దాదాపు లక్ష క్యూసెక్కుల వరద శ్రీశైలం జలాశయానికి చేరుతున్నది. ప్రస్తుతం వర్షాలు కొనసాగితే వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరో వైపు శ్రీరాంసాగర్ జలాశయానికి సైతం ఎగువ నుంచి వరద ప్రవాహం కొనసాగుతున్నది.

## ఎన్నికల హామీలను పారదర్శకంగా అర్హులకు అందించాలి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్

**టీ మీడియా,జులై 21,సూర్య పేట :**




దేశంలో, రాష్ట్రంలో ఏర్పడ్డ కొత్త ప్రభుత్వాలు ఎన్నికల హామీలు పారదర్శకంగా నిజమైన పేదలకు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయం, ధర్మ బిక్షం భవన్లో సూర్యాపేట పట్టణ విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లతో కలిసి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తుల కొమ్ముకాసే విధానాన్ని మానుకొని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అర్హులైన పేదలకు అందించాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని లేని పక్షంలో అనేకమంది పేద ప్రజలు నష్టపోతారని గుర్తు చేశారు. పట్టణంలో బలమైన ప్రజాసంఘాలను నిర్మించుకొని పట్టణ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించి పార్టీని బలోపేతం కావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు మూడో తేదీన జరిగే జిల్లా నిర్మాణ విస్తృత కౌన్సిల్ సమావేశం జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన, రాష్ట్ర సమితి సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దీకొండ శీను, గుగులోతు రాజారామ్, నేలపట్ల చిన్న సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, బూర సైదులు, పెంద్ర కృష్ణ, తాళ్ల సైదులు, పున్నం రమేష్, నాగరాజు, వాడపల్లి గోపి, సా రెడ్డి వెంకట్ రెడ్డి, కొత్వాల్ సురేందర్,హరి,శేఖర్,కప్పల రాము తదితరులు పాల్గొన్నారు.

## చేపల మార్కెట్ ను వినియోగంలోకి తేవాలి



**టీ మీడియా, జులై 21,వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలోని హరిజనవాడ కు వెళ్లే దారిలో మారెమ్మ కుంట మలుపు దగ్గర కొందరు చేపల వ్యాపారులు చేపలను విక్రయిస్తున్నారు. అది ముందే ప్రమాదకరమైన మలుపు ఆ మలుపులో దగ్గర గతంలోనే ఒక టాటా సుమో చికెన్ సెంటర్ లోకి దూసుకెళ్లి ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు ఇంటిలో దూసుకెల్లడం జరిగింది. తరచు అక్కడ ప్రమాదాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వలన చేపల దారులు మూడు పూవులు ఆరు కాయలుగా వ్యాపారం చేసుకుంటూ పోతున్నారు. చేపలు కొనడం కోసం ద్విచక్ర వాహనాలు కూడా అక్కడనే రోడ్డు మీద పెడుతున్నారు. జిల్లా కేంద్రం కావడం, హైదరాబాద్, మహబూబ్నగర్, శ్రీశైలం, నాగర్ కర్నూల్, బస్సులు నిత్యం ఇదే దారిలో వెళ్తుండడంతో వాహనాల రద్దీ కూడా పెరగడంతో అక్కడ ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కావున మునిసిపల్ యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం వెంటనే స్పందించి అక్కడ చేపల విక్రయాలను నిలిపి వేసి ప్రభుత్వం గతంలో కమాన్ చౌరస్తా వద్ద కేటాయించిన చేపల మార్కెట్ ను వినియోగంలోకి తీసుకు వచ్చి వ్యాపారం అక్కడ జరిగేలా చూడాలని, ప్రమాదలను అరికట్టాలని అధికారులను ప్రజలు, వాహనాదారులు కోరుతున్నారు.

## పేద విద్యార్థి ఉన్నత చదువు కోసం ఆర్థిక సాయం



**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా మధనాపురం మండలం బొగ్గులోని తాండ కు చెందిన గౌరీ ఎన్. ఐ.టి లో సివిల్ ఇంజనీర్ కోర్సులో మణిపూర్ రాష్ట్రంలో సీటు వచ్చింది. మదనపురం మండలము బొగ్గులోని తాండకు చెందిన అమ్మాయి తండ్రి ముడవత్ శ్రీను నాయక్ పేద కుటుంబానికి చెందినవారు కావడం వల్ల అమ్మాయి ఉన్నత చడవుల చదివేందుకు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక పోవడం వల్ల అమ్మాయి పై చదువు నిమిత్తం అమరచింత,గద్వాల పట్టుచీరల వ్యాపారవేత్త, సామజిక సేవకుల అమరచింత వాస్తవ్యులు మహంకాళి శ్రీనివాసులు 15000/- వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహంకాళి విష్ణు, కవి తెలుగు తిరుమలేష్, వగ్గ రామలింగం, అమ్మాయి తండ్రి ముడవత్ శ్రీను నాయక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ కు సహకరించిన జిల్లెల



**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :** పెబ్బేరు మండల వై శాగాపూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి శంకర్ కూతురు (నిమ్స్) హాస్పిటల్ హైదరాబాదులో చికిత్స పొందుతుందని కుటుంబ సభ్యులు ఫోన్ చేసి ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి గారిని సంప్రదించగా ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి కి ఫోను చేసి వెంటనే మంజూరు చేయించిన సందర్భంగా ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి ఇంటికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపిన బొడ్డుపల్లి శంకర్ అదే విధంగా డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి కి మా కుటుంబం ఎప్పుడు రుణపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట్ల రాజు,తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, కరాటీ ఆంజనేయులు, తోమాలపల్లి శివ,తోమాలపల్లి రమేష్,మెకానిక్ శివ,సంద కేశవులు,తదితరులు పాల్గొన్నారు.



## గాయపడిన విలేకరిని పరామర్శించిన ప్రెస్ క్లబ్ మెంబర్స్

**టీ మీడియా, జులై 21,ముదిగొండ :**

ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విలేకరి హుస్సేన్ మియా బాబాని ఆదివారం తన నివాసానికి వెళ్లి ప్రెస్ క్లబ్ మెంబర్స్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బిక్షం ( నీలగిరి వార్త), గౌరవ అధ్యక్షుడు వెంకట్ (వి5), ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి (ప్రజా జ్యోతి), ఉపాధ్యక్షుడు కటారి క్రాంతి కుమార్ (సూర్య) ,కార్యదర్శి జి నరేష్ (శనార్తి తెలంగాణ), కోశాధికారి గడ్డం వెంకటి (జనం) సహాయ కార్యదర్శి,వీసరి అంజయ్య, (టీ మీడియా),వర్కింగ్ ప్రెసిడెంట్ .సురేష్, (నినాదం), ఆర్గనైజింగ్ సెక్రెటరీ.ఎన్. సైదులు, (తెలంగాణ వాణి) సభ్యులు. ఆర్ రమేష్ (నంబూరి టైమ్స్) అనిల్ (జనం నేత్రం) తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా సినీ ఇండస్ట్రీ మల్లారపు ఉపేందర్

**టీ మీడియా, జులై 21,ముదిగొండ :**



ముదిగొండ మండల పరిధిలోని షేక్ భాషా అనే వ్యక్తి షుగర్ ఎక్కువ అయ్యి అనారోగ్య సమస్య కారణంగా కుడి కాలి బొటనవేలు తీసేయడం జరిగింది.. అయితే అదే గ్రామానికి చెందిన మల్లారపు ఉపేందర్ (సినీ ఇండస్ట్రీ) ఈ విషయాన్ని తన మిత్రుల ద్వారా తెలుసుకొని తన వంతు సహాయంగా మొదట మొహరం పండుగ తరువాత రైస్ బ్యాగ్ ఇచ్చాడు. అక్కడితో ఆగకుండా సుమారు పది వేల రూపాయలు వెచ్చించి నిత్యావసరాల సరుకులు, రైస్, మెడిసిన్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్కే నాగుల్ మీరా, ఎస్కే బాబు, ఎస్కే అక్రమ్ తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి:ఎస్ఐ అశోక్ రెడ్డి

**టీ మీడియా,జులై 21,ఓదెల:**



పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలో గత మూడు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు, వాగులు చెరువులు కుంటలు, ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుండగా, అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్లకూడదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,పొత్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి తెలిపారు, రైతులు మోటార్ల దగ్గరికి వెళ్లినప్పుడు, జాగ్రత్త వహించాలని, కరెంటు స్తంభాలని, ముట్టుకోవద్దని హెచ్చరించారు, ఏదైనా ప్రమాదం , పొంచి ఉంటే, తెలియజేయాలని తెలిపారు, వాహనదారులు, రోడ్డుపై వెళ్తున్న సమయంలో, గుంతలు ఉన్న కారణంగా, నెమ్మదిగా వెళ్లాలని సూచించారు, అత్యవసర పరిస్థితుల్లో,100 డయల్ చేసి, సమాచారాన్ని వారికి తెలియజేయగలరు తెలిపారు.

## కన్వీనర్ గా సంజీవ్ నియామకం

**టీ మీడియా, జులై21,గోదావరిఖని ప్రతినిధి:**



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో- కన్వీనర్ గా కల్వల సంజీవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఆదివారం నియామక పత్రం అందజేశారు. అంబేద్కర్ యువజన సంఘంలో క్రియాశీలక పాత్రను పోషించారని, ఆయన సేవలను గుర్తించి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినయ్ కుమార్ నియామక పత్రం అందజేసినట్టు వెల్లడించారు.

## గురువుకు 5,500 నగదు ఆర్థిక సహాయం

**టీ మీడియా, జులై 21, గోదావరిఖని ప్రతినిధి:**



గోదావరిఖని పట్టణం విఠల్ నగర్ లోని శ్రీదేవి విద్యానికేతన్ పాఠశాల స్థాపించి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన పాపయ్య శాస్త్రి దంపతులను గురు పౌర్ణమి సందర్భంగా పూర్వ విద్యార్థులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. గురు పౌర్ణమి పురస్కరించుకొని సీనియర్ గురువు పాపయ్య శాస్త్రికి రూ.5,500 ఆర్థిక సహాయం అందజేసి పూర్వ విద్యార్థులు పాదాభివందనం చేశారు. ఆ దంపతులను సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల కుమార్, సిపిఐ నాయకులు కనకరాజు,అబ్దుల్ గఫూర్, వీరేశం,అజయ్,రాజయ్య, శ్రీనివాస్,అంజయ్య, ఆనంద్,రమేష్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి గుడిలో గురు పౌర్ణమి వేడుకలు.

### ు పాల్గొన్న వాల్మీకి నాయకులు.

**టీ మీడియా జూలై 21 చిన్నంబావి:** చిన్నంబావి మండల కేంద్రం లోని వాల్మీకి గుడి లో మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు, ఆధ్వర్యం లో గురు పౌర్ణమి సందర్భంగా వాల్మీకి మహర్షి కి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి మండలం లోని వివిధ గ్రామాల వాల్మీకి సంఘం నాయకులు సుధాకర్ నాయుడు,రామకృష్ణ నాయుడు,స్వామి నాయుడు, తదితరులు, పాల్గొన్నారు.



## విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

### ు ప్రభుత్వాన్నికి ఎస్ఎఫ్ఐ డిమాండ్

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :** భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) వనపర్తి కొత్తకోట మండల కేంద్రంలోని నివేధిత హైస్కూల్ లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మొగిలి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాకమిషన్ పై విద్యావిధానం గురించి, మేధావులతో చర్చల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక విద్యను అంగన్ వాడీ సెంటర్ల ద్వారా అందించాలని, ప్లేస్కూల్ గా అంగన్వాడీ కేంద్రాలను మార్చి కె.జి. నుండి మూడో తరగతి వరకు విద్యను అందించాలనే నిర్ణయం ప్రభుత్వ విద్యా రంగానికి తీవ్ర నష్టం చేసే చర్య అని ఎస్.ఎఫ్.ఐ. భావిస్తోంది అన్నారు. ప్రభుత్వం విద్యారంగంలో తీసుకోవాల్సిన చర్యలు గురించి, విద్యార్థి సంఘాలతో చర్చలు జరపాలని ఈ సందర్భంగా ప్రభుత్వాని కోరుతున్నాము. వచ్చే బడ్జెట్ లో విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేయాలని ఎస్.ఎఫ్.ఐ ప్రభుత్వాన్ని కోరుతుంది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా కమిటీ సభ్యులు వీరన్ననాయక్,భరత్,రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

### -మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్



**టీ మీడియా, జులై 21, గోదావరిఖని ప్రతినిధి:** మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పై అనేక ఆంక్షలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. ఆదివారం గోదావరిఖని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రైతాంగం కళ్ళల్లో ఆనందం నిండిందని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతుల కళ్ళల్లో కన్నీళ్లు మిగిలాయన్నారు. కేసీఆర్ పాలనలో ఇంటింటికి సంక్షేమ పథకాలను విజయవంతంగా అందించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ పాలన ఒక దిక్సూచి గా నిలిచిందన్నారు. కేసీఆర్ పాలనకు నీతి అయోగ్ అభినందించిందని గుర్తు చేశారు. కేసీఆర్ పై తప్పుడు మాటలు మాట్లాడిన నాయకులకు మేడిగడ్డలో ప్రవహించే గోదావరి నీరే నిదర్శనం అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ గాదం విజయ, మురళీధర్ రావు, వేణు, మొగిలి, రమేష్ ,తిరుపతి, జహీద్ పాషా, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ఏ శ్రీనివాస్, రమేష్, ఓదేలు, లక్ష్మీ, శ్యామ్, రాములు, సంధ్యారెడ్డి, శ్రీనివాస్, యువరాజ్, కనకరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు..

### -శాకాంబరి అలంకారంలో కామేశ్వరి అమ్మవారు...

**టీ మీడియా, జూలై 21, మహానంది:**

మహానంది పుణ్యక్షేత్రంలో గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారికి వైభవంగా శాకాంబరీ ఉత్సవం ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారి మూలమూర్తులకు ప్రత్యేక అభిషేకం చేసి, తదుపరి ముఖ్య అర్చకుల బృందం విశేషంగా, వివిధ రకాల కూరగాయలు,పండ్లతో అమ్మవారిని అలంకరించినారు. అనంతరం ఆలయ వేదపండితులు,ప్రధాన అర్చకులు, స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అర్చనలను కూరగాయలు, పండ్లతో నిర్వహించారు. నంద్యాలకు చెందిన లక్క పోయిన ప్రసాద్, ఆదిలక్ష్మి దంపతులు, 1000 కిలోల కూరగాయలు విరాళంగా అందజేశారు. ఆ కూరగాయలతో ఆలయాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. శాకాంబరి అలంకారంలో ఉన్న కామేశ్వరి అమ్మవారిని దర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, దాతలు, భక్తులు పాల్గొన్నారు.



## పవిత్ర హాజ్ యాత్రికుని సన్మానించి మాజీ మంత్రి

**టీ మీడియా, జులై 21, వనపర్తి బ్యూరో :** శ్రీరంగపురం మండల కేంద్రానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు జలీల్ గారి తల్లిదండ్రులు ఖలీల్ సాబ్ దంపతులు పవిత్ర హజ్ యాత్రకు వెళు తున్న సందర్భంగా నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పవిత్ర క్షేత్రం హజ్ యాత్రకు వెళ్ళడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. జీవితములో సమాజసేవ,నీతి నిజాయితీతో జీవించి మీరు ఇచ్చిన జన్మను సార్ధకత చేసుకొన్నాన్నని దేవుడికి కృతజ్ఞతలు తెలియజేయడానికి హజ్ యాత్ర చేస్తారని అన్నారు. వారి యాత్ర విజయవంతం కావాలని శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పృథ్వి రాజ్,గౌడ నాయక్,సుదర్శన్ రెడ్డి,అంజి,అర్జున్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముువ్వాను కలిసిన కారేపల్లి కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, జులై 21,కారేపల్లి:** ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మెన్ గా హైదారాబాద్ లో ఆదివారం పదవి భాధ్యతలు చేపట్టిన మువ్వా విజయ్ బాబు కు కారేపల్లి కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయ్ బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, ఎండి.యాకూబ్ అలి, తోగర శ్రీను తదితరులు ఉన్నారు.



# నేటినుంచి ఏపీ అసెంబ్లీ..

### పచ్చచొక్కాలు, సైకిల్ కండువాలతో టీడీపీ హాజరు

**టీ మీడియా, జులై 21, అమరావతి :**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రేపు ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న సమావేశాలు ఐదురోజుల పాటు కొనసాగే అవకాశముంది. ఈ సందర్భంగా అధికార టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముందుగా ఉదయం 8.30 గంటలకు వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం పసుపు రంగు దుస్తులు, సైకిల్ గుర్తు కండువాలతో అసెంబ్లీకి రావాలని టీడీఎల్పీ సూచించింది. ఈ సందర్భంగా ఉమ్మడి సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన బీఏసీ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ గడువు ఈనెలాఖరుతో ముగియనుండడంతో మరో 3 నెలలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టి, అక్టోబర్‌లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే ఆలోచన కూటమి ప్రభుత్వానికి ఉంది. ఈ సమావేశంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుతో పాటు కూటమి ఇచ్చిన కీలక హామీలపై బిల్లును ప్రవేశపెట్టే అవకాశముందని పార్టీ వర్గాలు వెల్లడించాయి .వైసీపీ పాలన తీరుపై ఇప్పటికే నాలుగు శ్వేతపత్రాలను విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుమరో మూడు పత్రాలను అసెంబ్లీ సమావేశంలో విడుదల చేయనున్నారు. జూన్‌లో అధికార పగ్గాలు చేపట్టిన ప్రభుత్వం తొలిసారిగా ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారానికి అసెంబ్లీ నిర్వహించింది. ప్రస్తుతం రెండోసారి రేపటి నుంచి పూర్తిస్థాయి సమావేశాలు నిర్వహించనున్నది. %ళి5:44 జూఎ, 21/07/2024రి% శనగపాటి మురళీకృష్ణ %హ్ఘుఘుస్తుజూఫఅ వీబతుశ్రీఅ%: నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన




## మొబైల్ ఫోన్ ను ప్రయాణికురాలు కు అప్పగించిన ఆర్టీసీ సిబ్బంది

**టీ మీడియా, జులై 21,ఖమ్మం :**

సూర్యాపేట నుంచి ఖమ్మం వరకు ప్రయాణం చేసిన ప్రయాణికురాలు బస్సులో మర్చిపోయిన ఆండ్రాయిడ్ మొబైల్ సెల్ ఫోన్ ను భద్రంగా ప్రయాణికురాలికి ఆర్టీసీ సిబ్బంది అప్పగించి ఆర్టీసీ బస్సులో ప్రయాణం భద్రతకు,భరోసా కు మార్గమని నిరూపించారు.

ఆదివారం సాయంత్రం సూర్యాపేట నుండి ఖమ్మం కు ప్రయాణం చేసిన ఖమ్మం నగరం మామిళ్లగూడెం ప్రాంతానికి చెందిన కే.సరిత అనే ప్రయాణికురాలు పొరపాటున బస్సులో మర్చిపోయిన తన ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ను పూర్తి వివరాలను బస్ స్టేషన్ లో స్టేషన్ మేనేజర్ కు తెలియజేయగా బస్సు సిబ్బందిని అప్రమత్తం చేసిన స్టేషన్ మేనేజర్ ఆకుతోట శ్రీనివాసరావు బస్ కండక్టర్ సహాయంతో దొరికిన ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ను తిరిగి సదరు మహిళా ప్రయాణికురాలికి స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో అప్పగించడం జరిగింది.

ఆర్టీసీ ప్రయాణం ద్వారా తమకు పోయిన ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ దొరకటం పట్ల హర్షం వ్యక్తం చేసిన ప్రయాణికురాలు సరిత జై ఆర్టీసీ! జై జై ఆర్టీసీ!! అంటూ భద్రతకు,నమ్మకానికి చిరునామా గా ఉన్న ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని నినదించారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ పాత బస్టాండ్ మేనేజర్ ఆకుతోట శ్రీనివాసరావు,సెక్యూరిటీ కానిస్టేబుల్ అంకతి రమేష్,బస్ కండక్టర్ సత్యనారాయణ,ప్రయాణికురాలు సరిత మరియు వారి బంధువులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# మరో మూడురోజులు భారీ వర్షాలు..



### ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

**టి మీడియా, జూలై 21,హైదరాబాద్:**

రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఒడిశా పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం వాయువ దిశగా కదులుతూ ఉదయం 8.30 ఒడిశాను ఆనుకొని ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగుతుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న 12గంటల్లో ఛత్తీస్‌గఢ్ మీదుగా వాయువ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని పేర్కొంది. రుణపవన ద్రోణి సగటు సముద్రమట్టం వద్ద జైసల్మేర్, కొటా, గుణ, మాండ్లా, ఇంటీరియర్ ఒడిశా, ఛత్తీస్‌గఢ్.. తూర్పు-ఆగ్నేయ బంగాళాకాతం మీదుగా అల్పపీడనం మధ్యగా వెళ్తుందని తెలిపింది. ఈ క్రమంలో రాగల మూడురోజు రోజుల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పలుచోట్ల ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లా భారీ వర్షాపాతం నమోదైంది. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, హన్మకొండ, ములుగు, ఆదిలాబాద్‌లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది. మరికొద్ది జిల్లాల్లో మోస్తరు వాన కురిసింది. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా వెంపల్లెలో 18.5 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. అలాగే, ముప్కల్‌లో 12.5, అలూర్‌లో 15, నవీపేటలో 11.8, రేంజల్‌లో 11.8 సెంటీమీటర్ల వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా మామడలో 13.8, ఖానాపూర్‌లో 11.9, ములుగ జిల్లా మల్లంపల్లిలో 12.7 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.